# D

**SL. No. : N**

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 64 ]
Total No. of Questions : 64 ]

**CCE PR**
**Revised & Un-Revised**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L** **Code No. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)**

ದಿನಾಂಕ : 22. 06. 2018 ] [ Date : 22. 06. 2018

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125 ] [ Max. Marks : 125

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 64 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.



ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ
TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ
Tear here

## భాగం - ఎ

### (గద్యము, పద్యము)

కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 16 × 1 = 16

1. ఎలాంటి భూషణం నిజమైన భూషణం ?
2. వాణిజ్యవేత్త ఎలాంటి వాడు ?
3. రైతును మేలుకొలిపే ఆలారం గడియారం ఏమిటి ?
4. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ?
5. సామెతను కన్నడంలో ఏమని పిలుస్తారు ?
6. కుంభ కర్ణుడు దేనిపై వచ్చాడు ?
7. చులకనైన వస్తువులు ఏవి ?
8. మధుమాసం ఎక్కడ అవతరిస్తుంది ?
9. ఈర్ష్య ఎలా పుడుతుందని కర్ణుడు అన్నాడు ?
10. కణ్వుడు ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?
11. 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకున్న కవి ఎవరు ?
12. అమితాహారము దేనికి హేతువు ?
13. కల్పనా చావ్లా ఏ సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది ?
14. తండ్రి కోసం తన ఆయువును ధారపోసినదెవరు ?
15. దుర్యోధనునకు ఎవరిపై ఈర్ష్య ఉండేది ?
16. నేలపై కూలిన రావణుని వద్దకు వచ్చిన స్త్రీ ఎలా ఉంది ?

కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 16 × 2 = 32

17. విశ్రాంతి వలన కలిగే ప్రయోజనాలను తెల్పండి ?
18. 'ఆదాయ సేకరణ' అనగా ఏమిటి ?
19. ఏయే చికిత్సలో రైతు నేర్పరి ?

20. ఏది సత్యదూరం కాదు ?

21. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

22. వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా ఉంటుంది ?

23. ఏమి సిద్ధమని త్రిజట భావించింది ?

24. మట్టి దివ్వె ఎందుకు నిలవదు ?

25. కర్ణుని మాటలువిని కుంతీదేవి ఏమని పలికింది ?

26. అమెరికాలో కల్పన విద్యాభ్యాసాన్ని గురించి రాయండి ?

27. కంబారగారు ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ?

28. కత్తిని వీరమనాయునికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?

29. రైతు క్షేత్రలక్ష్మిని సేవించే తీరు తెల్పండి ?

30. ఈ లోకంలో పనికి రానివి ఏవి ?

31. ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?

32. ద్వైత వనంలోనికి వెళ్ళేందుకు అనుమతిని ఎలా పొందాలని కర్ణుడు చెప్తాడు ?

**కింది వానికి సందర్భములను వివరించండి :** 6 × 3 = 18

33. యతిథి సంపూజనము సలుపు మది సంతృప్తిపడన్

34. ఇంకేటి బ్రతుకు పో నాకు

35. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

36. ఈ రెండు సంకలనాలు ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు.

37. మాయయ్య సుడీయని యప్పగించు

38. తెలుగు సీమలోని రైతు జీవితం విశిష్టమైనది.

**కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

39. డా॥ అంతటి నరసింహం

40. ఎఱ్ఱా ప్రెగ్గడ

41. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

చదువదియెంత గల్గిన ..............................................

..............................................................

..............................................................

.................................................. భాస్కరా!

లేదా

భూషలుగావు ..................................................

..............................................................

..............................................................

............................................ నశియించునన్నియున్.

42. కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి : 1 × 4 = 4

ఓహో, కృషీవల! ఓ కష్టజీవి
జీవాలు సంసృష్టిజెందు నీకృషిని,
లోకాలు జీవించు నీ కష్టమందు
అన్నదాతవు నీవు అన్నమే నీవు!

లేదా

ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు
విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు
పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు
మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :

2 × 4 = 8

43. ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి ?

లేదా

కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలాగట్టెక్కించాడు ?

44. 'అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా' - దీనిని వివరించండి ?

లేదా

'కలహ కారణం' పాఠ్యమాధారంగా భీముని వృత్తాంతాన్ని వివరించండి ?

45. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : 4 × 1 = 4

బ్రతుకు తెరువు కోసం గోపాల కృష్ణయ్య కుటుంబం నాయుడు పేట చేరింది. ప్రకాశంగారి పదకొండేళ్ళ ప్రాయంలోనే తండ్రి మరణించాడు. తల్లి సుబ్బమ్మ ఆరుగురు పిల్లలతో కొంత కాలం వినోద రాయుడి పాలెంలో అన్నగారింట వుండి తన పిల్లలను విద్యావంతులుగా పెంచాలని ఒంగోలు చేరింది. పూట కూళ్ళ ఇల్లు పెట్టుకొని, పిల్లలను చదివింప సాగింది. పూటకూటిల్లు పెట్టడం సాటి వారిలో తలవంపులు, ఆత్మగౌరవానికి భంగం. అయినా తన పిల్లల పురోభివృద్ధికై సాహసించి ముందంజ వేసిన సాహస మాతృమూర్తి సుబ్బమ్మ.

*ప్రశ్నలు :*

అ) సుబ్బమ్మ తన పిల్లలను విద్యావంతులుగా చేయుటకు ఎక్కడికి చేరింది ?

ఆ) ప్రకాశంగారు ఏప్రాయంలో ఉన్నపుడు తన తండ్రి మరణించాడు ?

ఇ) బ్రతుకు తెరుపు కోసం గోపాల కృష్ణయ్య కుటుంబం ఎక్కడికి చేరింది ?

ఈ) సుబ్బమ్మకు ఎంతమంది పిల్లలు కలరు ?

## భాగం - బి

## (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 10 × 1 = 10

46. 'సరసి' — ఈ పదానికి అర్థం

(ఏ) సముద్రం (బి) కొలను

(సి) కాలువ (డి) బావి

47. 'భాస్కరుడు' — దీనికి పర్యాయ పదములు

(ఏ) ఈశ్వరుడు, దివాకరుడు (బి) కర్ణుడు, సూర్యుడు

(సి) భీముడు, ఆదిత్యుడు (డి) సూర్యుడు, దివాకరుడు

48. 'అంబరం' — దీనికి నానార్థములు

(ఎ) ఆకాశం, వస్త్రం (బి) ఆకాశం, భూమి

(సి) దూది, పవనం (డి) వస్త్రం, బట్ట

49. పర + ఉపకారం = పరోపకారం — ఇది ఈ సంధియగును.

(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) యణాదేశ సంధి

(సి) గుణ సంధి (డి) వృద్ధి సంధి

50. దివ్యవస్తువు — ఇది ఈ సమాసమగును

(ఎ) కర్మధారయ సమాసం (బి) ద్వంద్వ సమాసం

(సి) తత్పురుష సమాసం (డి) ద్విగు సమాసం

51. డు, ము, వు లు — ఈ విభక్తికి ప్రత్యయాలు

(ఎ) చతుర్థీ విభక్తి (బి) తృతీయా విభక్తి

(సి) ద్వితీయా విభక్తి (డి) ప్రథమా విభక్తి

52. భాగవతమునందలి భాగములను ఇలాపిలుస్తారు

(ఎ) స్కంధములు (బి) పర్వములు

(సి) కాండలు (డి) సర్గలు

53. 'ఉత్పలమాల' వృత్తములో — ఈ గణములు వచ్చును

(ఎ) న, జ, భ, జ, జ, జ, ర (బి) స, భ, ర, న, మ, య, వ

(సి) భ, ర, న, భ, భ, ర, వ (డి) మ, స, జ, స, త, త, గ

54. బెంగళూరు నందలి మేడలు గగనాన్ని తాకుచున్నట్లున్నవి. ఇది ఈ అలంకారమగును.

(ఎ) ఉపమా (బి) అతిశయోక్తి

(సి) స్వభావోక్తి (డి) శ్లేష

55. లేఖకు ప్రాణం

(ఎ) తేది (బి) సంబోధన

(సి) ముగింపు (డి) విలాసం

**కింది వాటికి పద సంబంధాలను రాయండి :** 4 × 1 = 4

56. ఇ, టి, తి లు : ఔప విభక్తులు :: ఐ, ఔ లు : ......................... .

57. నామవాచకం : పేర్లను తెలుపును :: క్రియ : ......................... .

58. శయ్య : సెజ్జ :: చంద్రుడు : ......................... .

59. సుగంధం × దుర్గంధం :: ధర్మం × ......................... .

60. **కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** 1 × 3 = 3

ఇరులు నిశాసతీ భుజము లెక్కి, శిరమ్మున నిక్కి తారకా

61. **కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి :** 1 × 3 = 3

నల్ల కల్వల వోలె ఉల్లసిల్లెడునిరుల్
కాసారములలోన గ్రాలుగాత

## భాగం - సి
### (సామెత, లేఖ మరియు వ్యాసం)

62. **కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి :** 1 × 3 = 3

అనువుగాని చోట అధికులమనరాదు.

*లేదా*

కంచు మ్రోగునట్లు కనకంబుమ్రోగునా

63. **కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** 1 × 5 = 5

మీ వీధిలో వీధి దీపాల సౌకర్యమును కల్పించమని కోరుతూ గ్రామాధికారిగార్కి లేఖ రాయండి.

*లేదా*

మీరు చూసిన విహార యాత్ర స్థల విశిష్టతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

64. **కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి :** 1 × 5 = 5

* వార్తాపత్రికలు
* జాతీయ సమైక్యత
* విద్యార్థులు - సంఘసేవ